# చేరువైన గ్రామీణ వైద్యం

- పీహెచ్‌సీల్లో మెరుగుపడిన సదుపాయాలు
- పెరిగిన ప్రసవాల సంఖ్య



దామరచర్ల : దవాఖానలో ప్రసూతి అయిన మహిళ(ఫైల్

దామరచర్ల, సెప్టెంబర్ 9 : రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్యానికి ప్రాధాన్యం పెరిగింది. ప్రభుత్వం ప్రతి మండలానికి నూతన మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి మండలానికి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్లను ఏర్పాటు చేసింది. సిబ్బందిని నియమించి ఎక్కడికక్కడ వైద్యం గ్రామాలకు చేరువ చేసింది. దీనితో పాటుగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన ప్రోత్సహాకాలు అందజేసి నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలను అందజేయడంతో సర్కారు దవాఖానలు ఆదరణ పెరిగింది. ప్రతి ఆడబిడ్డ నేను పోతనమ్మ సర్కారు దవాఖానకు అనే స్థితికి చేరుకున్నాయి.

## ప్రోత్సాహకాలతో పెరిగిన ప్రసవాలు

సర్కారు దవాఖానల్లో మంచి అనుభవం వైద్యులున్నప్పటికీ గత నుంచి నానుడి పడిపోయి పేదలు అప్పులు చేసి ప్రైవేటు దవాఖానకు వెళ్లి అనవసర ఖర్చులు పెట్టుకునేవారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన పథకాలతో అన్ని వర్గాల వారు ప్రభుత్వ దవాఖాన వైపు చూస్తున్నారు. గర్భిణులు ఫోన్ చేసిన వెంటనే ఆమెను ఆసుపత్రికి తీసుకొచ్చి ప్రసవమైన తర్వాత ఇంటివద్ద క్షేమంగా తల్లిబిడ్డను దించేసి వేస్తున్నాం. మగ బిడ్డ పుడితే రూ.12 వేలు, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్టు అందజేస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గతంలో పోల్చుకుంటే ప్రస్తుతం ప్రసవాలు అధికంగా పెరిగాయి. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఈ పథకం ప్రవేశపెట్టిన సమయం నుంచి ఇప్పటి వరకు 374 ప్రసవాలు జరిగాయి. గతంలో పొల్చుకుంటే ఈ ప్రసవాలు అధికం. వీరిలో 237 మందికి కేసీఆర్ కిట్లు అందజేశారు.

## జాతీయ ఆరోగ్య సంస్థ గుర్తింపు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు సేవలను అందిస్తుంది. ఇద్దరు వైద్యులు, ఒక ఆయుష్ వైద్యురాలు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటు సేవలను అందిస్తున్నారు. కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు, రోగుల పట్ల మంచి ప్రవర్తన, దీర్ఘకాలిక రోగుల వైద్య సేవలపై క్రమంలో జాతీయ ఆరోగ్య సంస్థ నుంచి ఉత్తమ దవాఖాపగా అవార్డు పొందింది.

దవాఖానలో రోగులకు అందిస్తున్న సేవలు, రికార్డుల నిర్వాహణ, నాణ్యతా ప్రమాణాలు, రోగుల పట్ల మంచి ప్రవర్తనలో ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్ లభించింది. రాష్ట్రంలో మొత్తం ఐదు దవాఖానల్లో దామరచర్ల పీహెచ్‌సీకి 89.17 మార్కులు లభించి ఉత్తమ పీహెచ్‌గా నిలిచింది. దవాఖానలో ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, 6 బెడ్లు ఉన్నాయి. గతంలో ఇక్కడ 100 పైగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు.

# ప్రశాంతత, పారదర్శకతే లక్ష్యం

- డబ్బు, మద్యం, తాయిళాలపై నిరంతర నిఘా
- రూ.50వేల నగదు దాటితే ఆధారాలు చూపాల్సిందే
- 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో నల్లగొండ ఎస్పీ అపూర్వరావు



ఇంటర్వ్యూ Interview

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్10(నమస్తే తెలంగాణ) : ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో పోలీసు శాఖ ఎన్నికల సంఘం పరిధిలో డిప్యూటేషన్‌గా పని చేస్తున్నట్లుగా లెక్క. ఎన్నికల సంఘం నిబంధనలు, ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తాం. రాష్ట్రంలోనే ఆరు నియోజకవర్గాలతో పెద్ద జిల్లాగా నల్లగొండ ఉంది. ఇక్కడ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడమే మా లక్ష్యం. ఇప్పటికే పలు దఫాలుగా ఎన్నికల విధులపై సిబ్బందికి అవగాహన కల్పించాం. జిల్లా పోలీసులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నారు. నోటిఫికేషన్ నుంచి జిల్లా సిబ్బందికి తోడుగా కేంద్ర బలగాలు కూడా రంగంలోకి దిగుతాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పూర్తి అప్రమత్తతో పకడ్బందీగా వ్యవహరిస్తాం.

## డబ్బు, మద్యం పంపిణీ కట్టడి

ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం పంపీణిలకు అడ్డుకట్ట వేయడమే ప్రధాన లక్ష్యం. వీటితో పాటు ఇతర ప్రలోభాలను కట్టడి చేస్తాం. ఇందుకోసం నిరంతరం చెకింగ్‌లు జరుగుతాయి. వాడపల్లి, అడవిదేవులపల్లి, నాగార్జునసాగర్‌లలో అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. వీటితో పాటు ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయి. 18 ఫ్లైయింగ్ స్వాడ్‌లు ఇప్పటికే రంగంలో ఉన్నాయి. నోటిఫికేషన్ నాటి నుంచి విస్త్రత తనిఖీలు ఉంటాయి. వీటిపై ఫిర్యాదు కోసం సీ–విజిల్ యాప్ అందుబాటులో ఉంది. ఎవరైనా నేరుగా సమాచారం ఇచ్చినా స్పందిస్తాం.

## రూ.50వేల నగదుకు మించొద్దు.

నగదు రవాణా విషయంలో నిబంధనలు కఠినంగా ఉన్నాయి. రూ.50 వేలకు మించి డబ్బు ఉంటే తగిన ఆధారాలు వెంట ఉండాలి. ముఖ్యంగా ఆ డబ్బు రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించినదిగా తేలితే వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం. హాస్పిటల్ అవసరాలు, వ్యవసాయ, వ్యాపార సంబంధిత డబ్బుగా తేలితే వెంటనే సదరు వ్యక్తులకే అప్పజెప్పేలా ఆదేశాలు ఉన్నాయి. సామాన్యులు సైతం అనవసరంగా పరిమితికి మించిన డబ్బును వెంట తీసుకెళ్లకపోవడమే మంచిది. నగదు, డబ్బు పంపిణీపై కఠిన చర్యలు ఉంటాయి.

## పాత నేరస్తుల బైండోవర్.

జిల్లా పరిధిలోని రౌడీషీటర్లను, పాత నేరస్తును ఇప్పటికే ఆయా పోలీసు స్టేషన్ల వారీగా గుర్తించాం. ఇప్పటికే వీరిలో 2వేల మంది వరకు ఎక్కడికక్కడే బైండోవర్లు చేశాం. ఎన్నికల సమయంలో ఏలా ఉండాలో ఒక దఫా కౌన్సెలింగ్ ఇచ్చాం. పోలింగ్ నాటికి మరో సారి కూడా కౌన్సెలింగ్ ఇస్తాం. ఎన్నికల్లో ఘర్షణలకు, హింసకు ఎవ్వరూ పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయి. సమస్యాత్మక గ్రామాలను కూడా ఇప్పటికే గుర్తించాం. వీటిల్లో సీనియర్ అధికారులతో నిరంతర నిఘా కొనసాగుతున్నది. ఇక్కడ అవసరాన్ని బట్టి అదనపు బలగాలను కూడా దించుతాం. ఆయా పార్టీలు, అభ్యర్థులు కూడా శాంతియుత ఎన్నికలకు సహాకరించాలని విజ్ఞప్తి.

## సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

ఎన్నికల్లో ప్రస్తుతం సోషల్ మీడియా పాత్ర కూడా కీలకంగా మారింది. పార్టీలు, అభ్యర్థులు తమ ప్రచారానికి వేదికగా మార్చుకున్నారు. సోషల్ మీడియాలో పార్టీలు, కులాలు, మతాల పేరుతో ఇతరులను రెచ్చగొట్టేలా, ఘర్షణకు తావిచ్చేలా ఎవ్వరూ కామెంట్స్ పెట్టినా, పోస్టులు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం. దీనిపై ప్రత్యేక విభాగంతో నిరంతర నిఘాను ఏర్పాటు చేశాం. ఇలాంటి వాటిపై నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చినా చట్టపరంగా చర్యలు చేపడతాం.

## అనుమతి తప్పనిసరి.

ఎన్నికల సందర్భంగా నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలకు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి. అనుమతి లేకుండా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తాం. ఇందు కోసం ప్రత్యేకంగా సువిధ యాప్ కూడా అందుబాటులో ఉంది. యాప్‌లో లేదంటే నేరుగా కూడా అనుమతి కోసం దరఖాస్తు చేయవచ్చు. నామినేషన్ల దాఖలు సమయంలోనూ ర్యాలీలు, మీటింగ్‌లకు ముందే అనుమతి తీసుకోవాలి. ఇక లౌడ్ స్పీకర్లు, ప్రచారం కోసం వినియోగించే వాహానాలకు సైతం అనుమతి తీసుకోవాలి. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకే ప్రచారానికి అనుమతి ఉంది. దీన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన



తిప్పర్తి : ఇండ్లూరులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న శాలిగౌరారం సీఐ రాఘవరావు

తిప్పర్తి, అక్టోబర్ 10 : మండలంలోని ఇండ్లూరు, రాజుపేట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మంగళవారం శాలిగౌరారం సీఐ రాఘవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వసతులు ఉన్నాయాలేవా చూశారు. అనంరం ఆయన మాట్లాడుతూ సమస్యాత్మాక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైన ఎన్నికల నిబంధనలు ఉల్లఘింస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## తిప్పర్తిలో వాహనాల తనిఖీ

తిప్పర్తి: తిప్పర్తి ఎస్‌ఐ ధర్మా ఆధ్వర్యంలో మండలకేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తరలిస్తే ఆధారాలు చూపించాలన్నారు. లేకుండా నగదు సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీరాచారి, నాగులవంచ లింగరావు, ఏఎస్‌ఐ లింగయ్య పాల్గొన్నారు

## రాఘవాపురంలో వైద్య శిబిరం

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 10 : మండలంలోని రాఘవాపురం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యం చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దొండ కమలమ్మ, పంచాయతీ కార్యదర్శి మేడి స్వామి, అంగన్‌వాడీ టీచర్ పద్మావతి, ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ సత్యానందం, ఆశ కార్యకర్త పద్మశ్రీ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

- 4.15 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణకు ప్రణాళిక
- సూర్యాపేట జిల్లాలో 296 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- గన్నీ బ్యాగులు, వెయింగ్ మిషన్లు సిద్ధం
- నేడు రాష్ట్ర స్థాయి అధికారుల సమావేశంలో ప్రారంభ తేదీ ఖరారు

సూర్యాపేట, అక్టోబర్ 10 : తెలంగాణలో ప్రతి ఏటా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే రైతు పండించిన పంటల సమీపంలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరిస్తున్నది. అందులో భాగంగానే ఈ సంవత్సరం వానకాలం రైతులు పండించిన వరి పంటను కొనుగోలు చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 3,46,739 ఎకరాలల్లో రైతులు వరి సాగు చేశారు. దాదాపు 9,61,046 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి అవుతుందని అంచనా. సాధారణంగా వానకాలం రైతులు సన్న ధాన్యం అధికంగా పండిస్తుంటారు. దాదాపు 78,987 మెట్రిక్ టన్నుల ధాన్యం తినడానికి రైతులు, స్థానికులు కొనుగోలు చేస్తారని అంచనా వేస్తున్నారు. దానికి తోడు 1,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విత్తనాలకు వినియోగించనున్నారు. మరో 3,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులు, ట్రేడర్స్ కొనుగోలు చేయగా 1,15,000 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలో వ్యవసాయ మార్కెట్‌లో రైతులు అమ్ముకుంటారని అంచనా వేయడం జరిగింది. ఇలా పోను జిల్లా వ్యాప్తంగా దాదాపు 4,15,559 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

## 296 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..

రైతులు పండించిన పంటకు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు జరుపుతారు. 17 శాతం కన్నా తేమ శాతం తక్కువగా ఉన్న ధాన్యానికి ప్రభుత్వం గ్రేడ్–ఏ రకానికి రూ.2,203, కామన్ రకానికి 2,183 ఇవ్వడం జరుగుతుంది. దాంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం అమ్ముకుంటారని అంచనా వేసి అధికారులు ధాన్యం సేకరణ చేయడానికి 296 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 4,15,559 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయనున్నారు. ఈ ధాన్యం సేకరణకు దాదాపు 1.034 కోట్ల గన్నీ బ్యాగులు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ ప్రస్తుతం జిల్లాల్లో 61.87 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. మరో 42.01 లక్షల బ్యాగులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం నాటికి జిల్లాకు రానున్నాయి.

## నేడు తేదీ ఖరారు అయ్యే అవకాశం

జిల్లాలో వరి కోతలు ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నాయి. దసరా నాటికి జిల్లా వ్యాప్తంగా కోతలు ముమ్మరం కానున్నాయి. అప్పటి వరకు ధాన్యం సేకరణ కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. బుధవారం రాష్ట్ర స్థాయిలో జరిగే జిల్లా అధికారుల సమావేశంలో తేదీ నిర్ణయించే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నారు. ఈ నెల చివరి నాటికి జిల్లా వ్యాప్తంగా 296 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.


## యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

**వేలం కోసం బహిరంగ ప్రకటన**

**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ–వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది : **21 అక్టోబర్ 2023**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ–వేలం సమయం) ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ ఖాతా నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | నల్గొండ | మహ్మద్ ఖలీల్ | XXXXXXXXXXX4646 | 109913 | 25 ఆగస్టు 23 | 30.100 | 27.990 |
| 2 | నకిరేకల్ TG | వేముల గోపి | XXXXXXXXXXXX0746 | 46617.81 | 30 మే 23 | 12.100 | 12.050 |
| 3 | మిర్యాలగూడ | రోల్లకంటి శ్రీనివాస్ రెడ్డి | XXXXXXXXXXXX2488 | 145885.88 | 25 ఆగస్టు 23 | 40.900 | 38.300 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**